RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 116 | మే 23 శనివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 116 | May 23 Saturday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


వేద పాఠశాలకు సీఎం శంకుస్థాపన

2

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ జనసంఘర్షణ

తెలంగాణ రాష్ట్రాన్ని రాబోయే రోజుల్లో 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఆశయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతి రావు ఫూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో (ఎస్ఎల్‌బీసీ) ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారతతో పాటు ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. దేశ సగటు వృద్ధి రేటు 8.2 శాతంగా ఉంటే, తెలంగాణ 10.7 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు కంటే ఎంతో వేగంగా దూసుకుపోతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే దేశ సగటు తలసరి ఆదాయం రూ.2.1 లక్షలు కాగా, తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని డిప్యూటీ సీఎం గర్వంగా ప్రకటించారు. ఈ వృద్ధి రేటును బట్టి చూస్తే నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాన్ని సాధించడం ఖచ్చితంగా సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరడం శుభపరిణామమన్న ఆయన, నిర్దేశిత లక్ష్యాలను మించి వ్యవసాయ రుణాలు పంపిణీ చేసినందుకు బ్యాంకర్లను అభినందించారు.

మిగతా 2వ పేజీలో..

## డిజిటల్ రంగంలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

### మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్ జనసంఘర్షణ

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాంకేతిక పరివర్తన) రంగంలో తెలంగాణను దేశంలోనే సరికొత్త రోల్ మోడల్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పౌర సేవలను మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజల చెంతకు చేర్చడమే లక్ష్యంగా ఒక ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్'ను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ నోవాటెల్ హెచ్ఐసీసీలో

మిగతా 2వ పేజీలో..

## ఎవరెస్ట్ పర్వతారోహణలో ఘోర విషాదం..

### ఇద్దరు భారతీయ పర్వతారోహకుల మృతి



న్యూఢిల్లీ జనసంఘర్షణ

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ పర్వత శిఖరంపై ఒక తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఎవరెస్ట్ అధిరోహణను విజయవంతంగా ముగించుకుని తిరిగి కిందకు దిగివస్తున్న క్రమంలో ఇద్దరు భారతీయ పర్వతారోహకులు ప్రాణాలు కోల్పోయినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. మరణించిన వారిని అరుణ్‌కుమార్ తివారీ, సందీప్ అరేగా గుర్తించారు. శిఖరం పైనుంచి కిందకు

మిగతా 2వ పేజీలో..

## సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టులో సవాల్

న్యూఢిల్లీ జనసంఘర్షణ

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల అభ్యసనాన్ని తప్పనిసరి చేస్తూ తెచ్చిన కొత్త విద్యా విధానం ఇప్పుడు న్యాయపరమైన వివాదంగా మారింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం నమోదైంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పక్షాన దాఖలైన ఈ పిటిషన్‌ను విచారించేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా ఇలాంటి నిబంధనను తీసుకురావడం వల్ల విద్యార్థులపై తీవ్ర విద్యాపరమైన, మానసిక ఒత్తిడి పెరుగుతుందని




మిగతా 2వ పేజీలో..

## విజయవంతంగా ముగిసిన స్వల్పశ్రేణి అగ్ని-1 క్షిపణి ప్రయోగం



భువనేశ్వర్ జనసంఘర్షణ

స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించగల అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతంగా పూర్తయింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ సమగ్ర పరీక్షా కేంద్రం నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ ప్రయోగం సాగింది. భూతలం నుంచి భూతలానికి ప్రయోగించే ఈ స్వల్పశ్రేణి క్షిపణి పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోగం ద్వారా క్షిపణికి సంబంధించిన అన్ని సాంకేతిక, కార్యాచరణ ప్రమాణాలను విజయవంతంగా ధృవీకరించినట్లు పేర్కొంది. గత ఏడాది జూలై మాసంలో కూడా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఇలాంటి పరీక్షనే విజయవంతంగా చేపట్టింది. ఈ అగ్ని-1 క్షిపణి సుమారు 700 నుంచి 1,200 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రు లక్ష్యాలను చాలా సులువుగా ధ్వంసం చేయగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే అత్యంత శక్తివంతమైన సామర్థ్యంతో దీనిని డీఆర్‌డీఓ రూపొందించింది. మరోవైపు, ఇదే నెల మే 8వ తేదీన అధునాతన అగ్ని క్షిపణిని ఒడిస్సాలోని

మిగతా 2వ పేజీలో..

## రిజర్వేషన్ల ఫలాలపై అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ జనసంఘర్షణ

దేశంలో రిజర్వేషన్ల ప్రయోజనాలను పొంది సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాలు తరతరాలుగా అదే కోటాను ఆశించడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒకే వర్గంలోని కొందరు వ్యక్తులు పదేపదే ఈ ఫలాలను అందుకోవడం వల్ల, అదే వర్గానికి చెందిన మిగతా పేదలకు అవకాశాలు దక్కకుండా పోతున్నాయని కోర్టు అభిప్రాయపడింది. తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉంటూ ప్రభుత్వ సర్వీసుల్లో పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, వారి పిల్లలకు ఇంకా రిజర్వేషన్ల కోటా ఎందుకని న్యాయస్థానం ప్రశ్నించింది. వెనుకబడిన తరగతులోని క్రీమీలేయర్ పరిమితులు, మినహాయింపులపై



మిగతా 2వ పేజీలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం — తెలుగు దినపత్రిక
23 శనివారం, మే 2026

## డిజిటల్ రంగంలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి..** నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఊహించని వేగంతో డిజిటల్ వైపు ప్రయాణిస్తోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో సరికొత్త డిజిటల్ సమీకరణాలు తెరపైకి వస్తున్నాయని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక మార్పులను వేగంగా అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందని అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతోందని, డిజిటల్ చెల్లింపుల నుండి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు దేశం సాధిస్తున్న పురోగతిని అంతర్జాతీయ సమాజం ఎంతో ఆసక్తిగా గమనిస్తోందని మంత్రి అన్నారు. ఈ డిజిటల్ విప్లవంలో భారతదేశ వృద్ధికి తెలంగాణ ఒక శక్తివంతమైన గ్రోత్ ఇంజిన్‌లా తోడ్పడుతోందని చెప్పారు. రాబోయే తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరికొత్త ఆవిష్కరణలు (ఇన్నోవేషన్స్), ప్రతిభ (టాలెంట్), ఆర్థిక వృద్ధిని అనుసంధానించే ఒక బలమైన ఎకో సిస్టమ్‌ను రాష్ట్రంలో బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. దీని ద్వారా 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే బలమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

ఒకప్పుడు కేవలం ఖాతాల నిర్వహణ, ఆడిటింగ్‌కే పరిమితమైన చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) నేడు కార్పొరేట్ సంస్థలకు వ్యూహాత్మక వ్యాపార సలహాదారులుగా మారడాన్ని మంత్రి అభినందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా అనలిటిక్స్ వంటి సరికొత్త సాంకేతికతల వల్ల ఆర్థిక రంగంలో అపారమైన అవకాశాలు రావడంతో పాటు, అంతే స్థాయిలో డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్‌లు, క్రిప్టో కరెన్సీ మోసాలు వంటి సరికొత్త సవాళ్లు కూడా పుట్టుకొస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో సీఏలు కేవలం ఫైనాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా, 'సైబర్ అష్యూరెన్స్'కు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని (అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్) కోరారు. ఈ డిజిటల్ సంస్కరణల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్-ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, సెబీ ప్రతినిధులతో పాటు ఆర్‌బీఐ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్ర ప్రగతికి వ్యవసాయమే వెన్నెముక అని పేర్కొంటూ, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు, అనుబంధ రంగాలకు మరింత మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే పారిశ్రామిక రంగంలో వేగంగా ఎదుగుతున్న తెలంగాణలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలతో పాటు మహిళా, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు ఇచ్చే విద్యా రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడులని అభివర్ణిస్తూ, బ్యాంకులు ఈ విషయంలో మరింత సానుకూల దృక్పథంతో వ్యవహరించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో సోలార్ ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వంటి పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని కోరారు.

బ్యాంకులు కేవలం డిపాజిట్లు సేకరించే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధిలో భాగస్వాములుగా మారాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న పట్టణీకరణ వల్ల సేవల రంగానికి (సర్వీస్ సెక్టార్) భారీ అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాలకు, మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలకు ఈ ఏడాది యుద్ధప్రాతిపదికన రుణాల పంపిణీ జరగాలని బ్యాంకర్లను ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్రంలో త్వరలోనే ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి రంగాలలో అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు ఆర్బీఐ, ఎస్బీఐ ఉన్నతాధికారులు, పలువురు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

### సంత్ సేవాలాల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

**సిఎంను కలిసి విన్నవించిన లంబాడా ప్రతినిధులు**

**హైదరాబాద్, మే22** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో లంబాడ ప్రజాప్రతినిధులు కలిశారు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో 'సంత్ సేవాలాల్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఎంను కలిసిన వారిలో ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ ఉన్నారు.

### సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై

# సుప్రీంకోర్టులో సవాల్

**మొదటిపేజీ తరువాయి..** ఆయన న్యాయస్థానానికి వివరించారు. ప్రస్తుత విద్యా విధానానికి భిన్నంగా ఉన్న ఈ నిర్ణయం కారణంగా అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర అయోమయం నెలకొందని పేర్కొంటూ ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు.

జాతీయ విద్యా విధానం (చీజ్రూ) మార్గదర్శకాలకు అనుగుణంగా సీబీఎస్ఈ తన విద్యా ప్రణాళికలో మార్పులు చేస్తూ, 9 మరియు 10 తరగతుల విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను చదవాలని, అందులో రెండు తప్పనిసరిగా భారతీయ భాషలే అయి ఉండాలనే నిబంధనను ప్రవేశపెట్టింది. అయితే ఎలాంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా, విద్యా సంవత్సరం మధ్యలో ఈ నిర్ణయాన్ని బలవంతంగా రుద్దడం సరికాదని పిటిషనర్లు గట్టిగా వాదిస్తున్నారు. ఈ వాదనలను ఆలకించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, వచ్చే వారంలో ఈ పిటిషన్‌పై సమగ్ర విచారణ చేపడతామని వెల్లడించింది. సుప్రీంకోర్టు తీసుకోబోయే నిర్ణయంపై ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

### ఎవరెస్ట్ పర్వతారోహణలో

## ఘోర విషాదం..

**మొదటిపేజీ తరువాయి..** దిగుతున్న సమయంలో సందీప్ అరే తీవ్రమైన అలసటతో అస్వస్థతకు గురయ్యారని, అక్కడ ఉన్న గైడ్స్ ఆయనను రక్షించడానికి శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ సెక్రటరీ జనరల్ రిషి భండారి తెలిపారు. అదేవిధంగా గురువారం సాయంత్రం వేళల్లో మరో పర్వతారోహకుడు అరుణ్ తివారీ కూడా ఎవరెస్ట్ నుంచి కిందికి వస్తూ ప్రసిద్ధ 'హిల్లరీ స్టెప్' వద్ద విపరీతమైన నీరసానికి లోనయ్యారని, నలుగురు గైడ్స్ ఆయనకు తక్షణ సాయం అందించినప్పటికీ ప్రాణాలు దక్కలేదని, క్యాంప్-2 వద్ద ఆయన కన్నుమూశారని వివరించారు.గత బుధవారం నాడు ఒకే రోజు రికార్డు స్థాయిలో అత్యధికంగా 274 మంది పర్వతారోహకులు ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించగా, ఆ బృందంలో సందీప్ అరే కూడా ఉన్నారు. అయితే దురదృష్టవశాత్తూ పర్వతం నుంచి కిందకు దిగుతున్న సమయంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గురువారం నాడు ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్న ఇంకొక బృందంలో ఉన్న అరుణ్ తివారీ సైతం పర్వతాన్ని దిగివస్తున్న క్రమంలోనే మరణించారు. ఒకే సారి ఇద్దరు భారతీయులు ఎవరెస్ట్ యాత్రలో మృత్యువాత పడటం పర్వతారోహణ వర్గాల్లో తీవ్ర విచారాన్ని నింపింది.

## విజయవంతంగా ముగిసిన స్వల్పశ్రేణి అగ్ని-1 క్షిపణి ప్రయోగం

**మొదటిపేజీ తరువాయి..** అబ్దుల్ కలాం ద్వీపం నుండి భారత్ విజయవంతంగా పరీక్షించిన సంగతి తెలిసిందే. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటెడ్ రీ-ఎంట్రీ వెహికల్ (వీ×=ఎ) సాంకేతికతతో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ అత్యాధునిక వ్యవస్థ ద్వారా వేర్వేరు ప్రాంతాలలో ఉండే బహుళ లక్ష్యాలను ఒకేసారి విజయవంతంగా ఛేదించే వీలుంటుంది. దేశానికి ఎదురవుతున్న అంతర్జాతీయ ముప్పులను, సవాళ్లను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ఈ ఎంఐఆర్‌వీ సాంకేతికత ఎంతో దోహదపడుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేస్తూ డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలను అభినందించారు.

### డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

**ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తుల గుర్తింపు**

**హైదరాబాద్, మే22** : మేడ్చల్ మల్కాజిగిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు. తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. భూములను తన మామ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి.. ఆ తర్వాత రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్లు అధికారులు గుర్తించారు. ఓ రియల్టర్ నుంచి 10 ఎ÷-లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది.

### రిజర్వేషన్ల ఫలాలపై అత్యున్నత

# న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి..** దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ సంచలన వ్యాఖ్యలు చేసింది. విద్యా, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక ఉన్నత స్థాయి లభించిన తర్వాత కూడా, మళ్లీ తర్వాతి తరం కోసం కోటాను ఆశించడం సరికాదని, ఇలాగైతే దేశం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేదని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది.

ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని, కానీ రిజర్వేషన్ల సాయంతో తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే సామాజిక వర్గంలో ఉన్నత స్థితికి చేరిన వారే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం పేర్కొంది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన క్రీమీలేయర్ నిబంధనలను మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక ఇంద్ర సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో క్రీమీలేయర్ వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేయవచ్చు. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ అధికారుల పిల్లలను క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలు కాగా, ఈ కేసులో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

### వేద పాఠశాలకు భూమిపూజ

### యాదగిరి గుట్టకు నేడు సీఎం

**హైదరాబాద్, మే22** : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వేద పాఠశాలకు భూమిపూజ, లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరుతారు. అనంతరం 9:15 గంటలకు ప్రతిపాదిత వేద పాఠశాల స్థలానికి చేరుకుంటారు. 9:15 నుంచి 9:45 మధ్య వేద పాఠశాలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. సరిగ్గా ఉదయం 9:37 గంటలకు ఎస్ఎల్ఎన్ఎస్‌డీ వేద పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. 9:50కు వేద పాఠశాల స్థలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బయలుదేరుతారు రేవంత్ రెడ్డి. 10 గంటలకు దేవాలయానికి చేరుకుంటారు. 10 నుంచి 10:30 వరకూ స్వామివారిని దర్శించుకుంటారు. 10:30కు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి 10:40కి అక్కడికి చేరుకుంటారు. దయం 10:40 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. 11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11:10కి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం 11:15కు యాదగిరిగుట్ట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

# తునికి ఆకు కట్టలతో సామాన్యుడిలా ఇల్లందు ఎమ్మెల్యే

- అధికార గర్వం లేని అరుదైన నేత: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రూటే సపరేటు
- పదవి కంటే ప్రజాసేవే మిన్న: సామాన్యుడిలా కింద కూర్చుని తునికి ఆకు కట్టలు చుట్టిన ఇల్లందు ఎమ్మెల్యే





ఇల్లందు మే 22 (జన సంఘర్షణ)
రాజకీయాల్లో పదవులు రాగానే ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య భౌతిక దూరం పెరిగిపోవడం ఈ తరం రాజకీయాల్లో సర్వసాధారణంగా చూస్తుంటాం. కానీ, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మాత్రం ఇందుకు పూర్తి మినహాయింపు అని నిరూపిస్తున్నారు. తాను ప్రజాప్రతినిధిననే గర్వం కంటే, పేదరికం నుండి వచ్చిన ప్రజా సేవకుడిననే భావన ఆయన ప్రతి అడుగులోనూ స్పష్టంగా కనపడుతుంది. అధికారం అనేది ప్రజలపై చెలాయించడానికి కాదు, ప్రజలతో మమేకం కావడానికి లభించిన గొప్ప అవకాశంగా భావించే ఇలాంటి నేతలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయం. ఇటీవల ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామ పరిధిలోని మోకాళ్ళ రామయ్య గుంపు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వయంగా వెళ్లారు. ఇళ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్న తరుణంలో, లబ్ధిదారులకు అందుతున్న వసతులను, నాణ్యతా ప్రమాణాలను స్వయంగా వీక్షించడమే ధ్యేయంగా ఆయన ఈ పర్యటన చేపట్టారు. అధికారుల హంగామా లేకుండా, నేరుగా ప్రజల గుమ్మాల్లోకి వెళ్లి వారి సాధకబాధకాలను తెలుసుకోవడం ఆయన ప్రత్యేక శైలిని చాటిచెప్పింది. ఈ పర్యటనలో భాగంగా అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న ఊకే రామకృష్ణ ఇంటిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆ సమయంలో ఆ కుటుంబ సభ్యులంతా జీవనోపాధి కోసం తమ ఇంట్లో 'తునికి ఆకు కట్టలు' చుడుతూ నిమగ్నమై ఉన్నారు. వారిని చూడగానే ఎమ్మెల్యే గారు ఏమాత్రం సంకోచించకుండా, తన హోదాను పక్కనపెట్టి నేరుగా కింద కూర్చున్నారు. వారి చేతుల్లోని తునికి ఆకులను తీసుకుని, ఒక సామాన్య కూలీలా వారితో కలిసి కట్టలు చుట్టడం ప్రారంభించారు. ఒక నియోజకవర్గ నాయకుడు తమ పక్కన కూర్చుని పని చేస్తుంటే ఆ కుటుంబ సభ్యులు ఆనందంతో కూడిన ఆశ్చర్యానికి గురయ్యారు. కేవలం వారితో కలిసి పని చేయడమే కాకుండా, ఆ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను, వారి ఆర్థిక పరిస్థితులను ఎంతో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. హఠాత్తుగా తమ ఇంటికి ఎమ్మెల్యే రావడం, తమ కష్టంలో పాలుపంచుకోవడం చూసి రామకృష్ణ కుటుంబం ఒకింత అవాక్కయినా, ఆయన చూపిన ఆప్యాయతకు మనసారా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులని, పాలకులే ప్రజల సేవకులని చెప్పడానికి ఈ దృశ్యం ఒక సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఈ సంఘటన కేవలం ఒక రాజకీయ పర్యటన మాత్రమే కాదు, నేటి రాజకీయ వ్యవస్థకు, సమాజానికి ఒక నూతన సందేశాన్ని ఇస్తోంది. నాయకుడు అంటే వేదికలపై ఉపన్యాసాలు ఇచ్చేవాడు కాదు, ప్రజల కష్టాల్లో, వారి దైనందిన జీవితాల్లో భాగస్వామి కావాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆచరించి చూపించారు. ప్రజా ప్రతినిధులు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాలంటే ప్రోటోకాల్స్ కంటే ప్రేమ, ఆప్యాయతలే ముఖ్యమని నిరూపించిన ఈ వైనం నియోజకవర్గ వ్యాప్తంగా సంచలనంగా మారడమే కాకుండా, అందరినీ ఆలోచింపజేస్తోంది.

# స్లాబ్ వేడెక్కదు.. ఇల్లూ ఉడకదు: ఇల్లందు రతన్ మెడికల్ యజమాని సూపర్ ఐడియా

- ఎండల తీవ్రతకు ఇల్లందు వ్యాపారి 'గ్రీన్ షేడ్ నెట్' వినూత్న ఐడియా
- ఖర్చు తక్కువ.. ఫలితం ఎక్కువ

ఇల్లందు మే 22 (జన సంఘర్షణ)
ఈ ఏడాది సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ, పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలు ఎండల తీవ్రతకు విలవిలలాడిపోతున్నారు. ఇళ్లను చల్లబరుచుకోవడానికి ఏసీలు, కూలర్లు వాడుతున్నప్పటికీ గుమ్మం దాటని వేడి, నెలకు వచ్చే భారీ కరెంట్ బిల్లులు సామాన్యుడి నడుం విరుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ఆమ్ బజార్‌కు చెందిన ఓ వ్యాపారి ఆలోచించిన వినూత్న ఐడియా ఇప్పుడు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఆమ్ బజార్ లోని ప్రముఖ 'రతన్ మెడికల్ హాల్' యజమాని ఎండల తీవ్రత నుండి శాశ్వత ఉపశమనం పొందేందుకు ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. తన షాపు పైన ఉన్న ఇంటి మేడ (స్లాబ్) పై భాగం అంతా కవర్ అయ్యేలా 'గ్రీన్ షేడ్ నెట్' (పచ్చటి నీడ వల)ను ముందస్తుగా ఏర్పాటు చేసుకున్నారు. సాధారణంగా నర్సరీలలో, తోటల్లో మొక్కలను ఎండ నుండి కాపాడటానికి వాడే ఈ నెట్‌ను, ఆయన తన ఇంటిపై అమర్చి స్మార్ట్ థింకింగ్‌ను చాటుకున్నారు. ఈ షేడ్ నెట్ ఏర్పాటు చేయడం వల్ల సూర్యరశ్మి నేరుగా కాంక్రీట్ స్లాబ్‌పై పడకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా రోజంతా ఎండ కాసినా కూడా కింద ఉన్న ఇల్లు ఏమాత్రం వేడెక్కకుండా ఎల్లప్పుడూ చల్లగా ఉంటుందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ఈ వినూత్న పద్ధతి వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:**

75% నుండి 90% వరకు ఎండ నిరోధం: సూర్యుడి నుండి వచ్చే తీవ్రమైన వేడి కిరణాలను ఈ గ్రీన్ నెట్ గాల్లోనే శోషించుకోవడం వల్ల స్లాబ్ చల్లగా ఉంటుంది.
కరెంట్ బిల్లుల ఆదా: ఇల్లు సహజంగానే చల్లబడటం వల్ల ఇంట్లో నిరంతరం ఏసీలు, కూలర్లు వాడాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది నేరుగా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గిస్తుంది. తక్కువ ఖర్చు - ఎక్కువ లాభం: ఏసీల కొనుగోలు, మెయింటెనెన్స్ ఖర్చులతో పోలిస్తే ఈ షేడ్ నెట్




ధర చాలా తక్కువ. ఒకసారి అమరిస్తే కొన్ని ఏళ్ల పాటు ఎండల నుండి రక్షణ ఇస్తుంది. ఖర్చు తక్కువతో, అద్భుతమైన ఫలితాన్ని ఇస్తున్న ఈ 'షేడ్ నెట్' ఐడియాను పట్టణ ప్రజలతో పాటు ప్రతీ ఒక్కరూ అనుసరించదగ్గదని స్థానికులు కొనియాడుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరాలు, పట్టణాల్లో వేసవి తాపానికి ఇదొక చక్కటి చౌకైన ప్రత్యామ్నాయ మార్గమని పర్యావరణ ప్రేమికులు సైతం సూచిస్తున్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జననేత కోరం కనకయ్య

- ఇల్లందులో కార్ డ్రైవర్ల కలను నిజం చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య
- సమస్య ఏదైనా.. పరిష్కారం కనకయ్యే: కార్ షేడ్ నిర్మాణానికి స్వయంగా కొలతలు వేయించిన ఇల్లందు ఎమ్మెల్యే

ఇల్లందు మే 22 (జన సంఘర్షణ)
రాజకీయాల్లో నాయకుడి విశ్వసనీయతకు నిదర్శనం ఆయన ప్రజలకు ఇచ్చే హామీలు, వాటిని నెరవేర్చే విధానంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నియోజకవర్గ వ్యాప్తంగా సరికొత్త రికార్డు సృష్టిస్తున్నారు. ఎన్నికల సమయంలో తాను ప్రజలకు ఇచ్చిన ప్రతి చిన్న వాగ్దానాన్ని కూడా గుర్తుపెట్టుకుని, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడమే ధ్యేయంగా ఆయన ముందుకు సాగుతున్నారు. ప్రజాసమస్యల పట్ల తక్షణమే స్పందించే గుణమే ఆయనను ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసేలా చేస్తోంది. ఇందులో భాగంగానే, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని కార్ డ్రైవర్లు, యజమానుల చిరకాల సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కార్ సోదరులకు సురక్షితమైన పార్కింగ్ స్థలాన్ని, కార్ షేడ్‌ను ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఆయన రంగంలోకి దిగారు. ఇల్లందు ఫైర్ స్టేషన్ సమీపంలో అందుకోసం కేటాయించిన పార్కింగ్ స్థలాన్ని స్వయంగా సందర్శించి, పనులకు శ్రీకారం చుట్టారు. కేవలం హామీ ఇచ్చి వదిలేయకుండా, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను స్వయంగా తన వెంట పెట్టుకుని, కార్ షేడ్ నిర్మాణానికి సంబంధించిన కొలతలను ఎమ్మెల్యే దగ్గరుండి వేయించారు. సాంకేతిక లోపాలు లేకుండా, కార్ డ్రైవర్లందరికీ సౌకర్యవంతంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యను గుర్తించి, స్వయంగా కొలతలు వేయించిన ఎమ్మెల్యే గారి





చొరవను చూసి స్థానిక కార్ సోదరులు ఆనందంతో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. కార్ పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం, పట్టణంలోని సీఈఆర క్లబ్ స్టేడియానికి ఎమ్మెల్యే కనకయ్య చేరుకున్నారు. అక్కడ స్థానిక యువత, క్రీడాకారులు, పట్టణ ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, మినీ స్టేడియం పనుల పురోగతిని ఆయన అత్యంత నిశితంగా పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే ఈ ప్రాజెక్టులను సత్వరమే అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల పూర్తికి నిర్దేశిత గడువు విధించి, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అక్కడికక్కడే అధికారులకు పవర్‌ఫుల్ ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, అధికారులను పరుగులు పెట్టిస్తూ కోరం కనకయ్య సాగిస్తున్న ఈ పర్యటనలు స్థానికంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయి సమస్యల పరిష్కారమే 99 రోజుల కార్యాచరణ లక్ష్యం

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం మే 22 (జన సంఘర్షణ)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ' ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే ఒక అద్భుతమైన కార్యక్రమమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొనియాడారు. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, పాలనను నేరుగా ప్రజల ముంగిటకే తీసుకెళ్లడమే ఈ బృహత్తర ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వినూత్న కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో అపరిష్కృతంగా ఉన్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ఈ 99 రోజుల ప్రణాళిక యొక్క అసలు లక్ష్యమని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత పెంచడానికి మరియు ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఇదొక సువర్ణావకాశమని ఆయన అభివర్ణించారు. గ్రామాలు, పట్టణాలు ఆశించిన స్థాయిలో ప్రగతి సాధించాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ప్రణాళికాబద్ధమైన అడుగులతోనే ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజా సేవే పరమావధిగా ప్రతి ఒక్కరూ శ్రమించాలని కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా స్థానిక సంస్థల ప్రతినిధులు గ్రామాల రూపురేఖలను మార్చేందుకు నడుం బిగించాలని, అప్పుడే ఈ 99 రోజుల శ్రమకు సార్థకత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వంలోని ప్రతి శాఖ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కూనంనేని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో ఇలాంటి కార్యాచరణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎక్కడా అలసత్వానికి తావులేకుండా, నిర్దేశిత గడువులోగా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆయన గట్టిగా ఆదేశించారు. చివరగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ఈ ప్రగతి ప్రణాళిక ముగింపు వేడుకలపై ఆయన కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. రాబోయే జూన్ 12న నిర్వహించబోయే ముగింపు ఉత్సవాలను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ప్రముఖ నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళిలతో పాటు సీపీఐ పక్ష కార్పొరేటర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలి

- అధికారులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫోన్ లైన్ ఆదేశం





ఇల్లందు మే 22 (జన సంఘర్షణ)
పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం క్షేత్రస్థాయిలో వేగంగా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను శాసనసభ్యులు కోరం కనకయ్య నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు అండగా నిలుస్తున్నారు. అధికారం కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, స్వయంగా పేదల గుమ్మాల వద్దకు వెళ్లి పనుల ప్రగతిని పరిశీలించడం ఆయన బాధ్యతాయుతమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.మ ఇందులో భాగంగా ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామ పరిధిలో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ సముదాయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు మండల రాంమహేష్ అత్యంత చురుగ్గా పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లను స్వయంగా పరిశీలిస్తూ పనుల పురోగతిని ఎమ్మెల్యే గారికి వివరించారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేదల ఇళ్ల నిర్మాణాలు తుది అంకానికి చేరుకోవడం పట్ల ఈ ఇద్దరు నేతలు లబ్ధిదారులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇళ్ల నిర్మాణ నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు, మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్ధిదారులకు ఆప్యాయంగా సూచించారు. అదే సమయంలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల సముదాయాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడాన్ని ఎమ్మెల్యే గారు గమనించారు. లబ్ధిదారుల ఇబ్బందులను తక్షణమే తీర్చాలనే సంకల్పంతో, ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికక్కడే చరవాణి (ఫోన్) ద్వారా విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు తక్షణమే విద్యుత్ లైన్లను పునరుద్ధరించి, కనెక్షన్లు ఇవ్వాలని పవర్‌ఫుల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెన్నంటి ఉన్న ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు మండల రాంమహేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేదల సంక్షేమమే పరమావధిగా ఎమ్మెల్యే గపగలు, రాత్రి శ్రమిస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి మౌలిక వసతుల కొరత లేకుండా చూసేందుకు పార్టీ శ్రేణులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కరెంట్ కష్టాలను గుర్తించిన వెంటనే స్పందించి, స్పాట్‌లోనే అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే శైలిపై స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సాగిన ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు, మండల పార్టీ అధ్యక్షులు మండల రాంమహేష్‌తో పాటు స్థానిక సర్పంచ్ ధనసరి స్రవంతి రాజు, విజయలక్ష్మి నగర్ ఉప సర్పంచ్ గుడేల్లి రేణుక ఉపేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎట్టి హరికృష్ణ, ఇల్లందు పురపాలక కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, ప్రముఖ నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, వడ్ల శ్రీను, దండుగుల శివ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
శుక్రవారం
22 మే 2026

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన

❑ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

కొత్తగూడెం మే 22 (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' సమాజంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కొనియాడారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ ఫలాలు అందజేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం శ్రమిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యాచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి ఉన్నత సమీక్షా సమావేశానికి పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అవసరాలను గుర్తిస్తూ ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారని అభినందించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగానే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని వీరబాబు గుర్తుచేశారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, రైతన్నలకు కొండంత అండగా నిలుస్తూ 'రైతు భరోసా' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తీసుకొచ్చే క్రమంలో భాగంగా, సన్న వడ్ల సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా క్వింటాలుకు ప్రత్యేక బోనస్ అందిస్తూ ప్రభుత్వం భరోసా ఇస్తోందని కొనియాడారు. మహిళల ఆర్థిక స్వావలంబన, రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సుల్లో కల్పించిన 'ఫ్రీ బస్' (ఉచిత ప్రయాణ) సౌకర్యం రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపిందని, దీనివల్ల మహిళా లోకం అంతా ప్రభుత్వానికి నీరాజనాలు పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర భవిష్యత్తును మార్చే విద్యా వ్యవస్థపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని పసుపులేటి వీరబాబు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతానికి, విద్యార్థులకు




నాణ్యమైన విద్యా వసతులు కల్పించేందుకు విద్యా రంగంలో అనేక వినూత్న మార్పులు. సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి పట్ల ప్రజల్లో పూర్తి నమ్మకం ఏర్పడిందని అన్నారు. ఇంతటి మహోన్నతమైన అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాబోయే రోజుల్లో కూడా ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని, నూతన ఉత్సాహంతో మరొకసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటారని పసుపులేటి వీరబాబు ధీమా వ్యక్తం చేశారు.

# భద్రాచలంలో అర్ధరాత్రి టేకు చెట్ల నరికివేత

❑ ఫారెస్ట్ అధికారుల మెరుపు దాడి.. లక్షలాది రూపాయల కలప స్వాధీనం

భద్రాచలం మే 22 (జన సంఘర్షణ)

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా అటవీ శాఖ ఎన్ని కఠిన చట్టాలు తెస్తున్నప్పటికీ, కలప స్మగ్లర్ల ఆగడాలు మాత్రం రోజురోజుకూ శృతిమించుతున్నాయి. దట్టమైన అడవులను వదిలి, ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలనే తమ అక్రమ సంపాదనకు అడ్డగా మార్చుకుంటున్నారు. తాజాగా భద్రాచలం పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు కప్పి, అత్యంత విలువైన పాత టేకు చెట్లను నరికివేసిన ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. భద్రాచలం ఎక్సైజ్ శాఖ కార్యాలయం పక్కనే ఉన్న ఖాళీ ప్రాంగణంలో దశాబ్దాల కాలం నాటి, అత్యంత విలువైన నాలుగు పాత టేకు చెట్లు ఉన్నాయి. ఈ చెట్లపై కన్నేసిన కొందరు అక్రమార్కులు, ఎలాగైనా వాటిని తరలించి సొమ్ము చేసుకోవాలని పథకం పన్నారు. పగటిపూట జనం తిరిగే ప్రాంతం కావడంతో, తమ అక్రమ రవాణాకు అర్ధరాత్రి సమయాన్ని వేదికగా ఎంచుకున్నారు. అధికారుల నిఘా కళ్లు కప్పి, ఎవరూ లేని సమయం చూసి స్మగ్లర్లు రాత్రి రాత్రికే ఆ నాలుగు భారీ టేకు చెట్లను కుట్రపూరితంగా నరికివేశారు. తెల్లవారేసరికి వాటిని ముక్కలుగా చేసి మాయం చేయాలనే ప్లాన్‌తో పనులు ముగించారు. పట్టణ నడిబొడ్డున, అది కూడా ఒక ప్రభుత్వ కార్యాలయం పక్కనే ఇంతటి సాహసానికి ఒడిగట్టడం వెనుక స్థానిక కలప మాఫియా హస్తం ఉందనే అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ప్రాంగణంలో పచ్చని చెట్లను నరికివేసిన ఈ ఘటన తెల్లవారేసరికి స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పట్టణంలో ఇంత బహిరంగంగా అక్రమ నరికివేత జరగడంపై పర్యావరణ ప్రేమికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్లు వ్యక్తమవడంతో ఈ వ్యవహారం కాస్తా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. ఈ అక్రమ నరికివేత సమాచారం అందుకున్న వెంటనే భద్రాచలం ఫారెస్ట్ బీట్ అధికారులు నరేష్, రాము, రాజేష్‌లు ఏమాత్రం ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన అధికారులు, నరికివేసిన టేకు దిమ్మలను పరిశీలించారు. స్మగ్లర్లు వాటిని తరలించే లోపే అటవీ శాఖ సిబ్బంది రంగంలోకి దిగి ఆ కలపను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న టేకు కలపను అధికారులు అత్యంత భద్రత నడుమ స్థానిక ప్రభుత్వ టింబర్ డిపోకు తరలించారు. ఈ కలపను అటవీ శాఖ నిబంధనల ప్రకారం సీజ్ చేసి, తదుపరి



చర్యల నిమిత్తం డిపోలో భద్రపరిచినట్లు అధికారులు వెల్లడించారు. సమయానికి అధికారులు స్పందించడం వల్లనే ప్రభుత్వ ఆస్తి అయిన ఈ విలువైన కలప పరుల పాలు కాకుండా దక్కిందని చెప్పవచ్చు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న ఈ నాలుగు టేకు చెట్ల కలప విలువ బహిరంగ మార్కెట్లో లక్ష రూపాయలకు పైనే ఉంటుందని ఫారెస్ట్ అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కేవలం ఆర్థిక లాభం కోసమే ఇంతటి విలువైన పాత చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేసి, ప్రభుత్వ సంపదకు గండి కొట్టే ప్రయత్నం చేశారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన అక్రమార్కులు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని, నరికివేతకు పాల్పడిన సూత్రధారులు, పాత్రధారుల కోసం ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. పట్టణ నడిబొడ్డున జరిగిన ఈ ఘటన భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారికి హెచ్చరికగా నిలిచేలా కఠిన చర్యలు ఉంటాయని అధికారులు పేర్కొన్నారు.

# పేరుకే ఏజెన్సీ.. నాయకపోడు గిరిజనులకు తీరని ఆవేదన: కులదైవాల జాతరకు శాశ్వత స్థలమేది?

భద్రాచలం మే 22 (జన సంఘర్షణ)

చట్టాల ప్రకారం అది గిరిజన సంరక్షణే ధ్యేయంగా సాగే భద్రాచలం ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతం. కానీ, అక్కడి క్షేత్రస్థాయి వాస్తవాలు పరిశీలిస్తే.. ఆ అడవి బిడ్డల ఆత్మగౌరవానికి, ఆచారాలకు దక్కుతున్న గౌరవం ఎంతో అర్థమవుతుంది. తరతరాలుగా ప్రకృతిని నమ్ముకుని, తమ కులదైవాలను భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తూ వస్తున్న 'నాయకపోడు' గిరిజన తెగ ప్రజల సుదీర్ఘకాల ఆవేదన ఇప్పటికీ పాలకులకు, అధికారులకు కంటికి కనిపించకపోవడం అత్యంత విచారకరం. ఆధునిక సమాజంలో అందరికీ హక్కులు లభిస్తున్నా, ఈ అణగారిన తెగ ప్రజలకు మాత్రం తమ దైవాన్ని పూజించుకునేందుకు ఒక శాశ్వతమైన గుడి కూడా లేకపోవడం వారి దైన్యస్థితికి అద్దం పడుతోంది. నాయకపోడు గిరిజన తెగకు 'జాతర' అనేది కేవలం ఒక సాధారణ పండుగో, వినోదమో కాదు. అది వారి అస్థిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు, వారి పూర్వీకులు అందించిన పవిత్ర ఆచారాలకు నిలువెత్తు ప్రతీక. చిన్న పిల్లల నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరూ ఏకమై, తమ మూలాలను తలచుకుంటూ జరుపుకునే అత్యంత పవిత్రమైన వేడుక అది. సమాజానికి దూరంగా ఉన్నా తమ సంస్కృతిని సజీవంగా ఉంచుకుంటున్న ఇటువంటి గిరిజన పండుగలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ, దురదృష్టవశాత్తూ ప్రతి ఏటా జాతర సమయం వస్తోందంటే చాలు.. ఈ తెగ ప్రజల్లో భక్తి కంటే భయమే ఎక్కువగా కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం, ఏటా జాతర నిర్వహించుకోవడానికి వీరికి ఒక స్థిరమైన స్థలం అంటూ లేకపోవడమే. జాతర తేదీలు దగ్గరపడుతున్న కొద్దీ ఆ తెగకు చెందిన గ్రామ పెద్దలు, యువకులు తమ పనులన్నీ పక్కనబెట్టి, కాళ్లకు చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. "అయ్యా.. మా కులదైవాల జాతర చేసుకోవడానికి ఈ ఏడాదికైనా ఒక చోటు కేటాయించండి.. మా సంప్రదాయాన్ని కాపాడుకునే అవకాశం ఇవ్వండి" అంటూ



అధికారుల ముందు మోకరిల్లి ప్రాధేయపడాల్సిన దుస్థితి నెలకొంది. స్వంత గడ్డపైనే ఒక పండుగ చేసుకోవడానికి ఏటా అనుమతుల కోసం అర్జీలు పట్టుకుని తిరగాల్సి రావడం ఆ గిరిజన బిడ్డల గుండెల్లో తీరని గాయంగా మారుతోంది. వివిధ రకాల వ్యాపార, వాణిజ్య అవసరాలకు, ఇతర ప్రాజెక్టులకు వందల ఎకరాల ప్రభుత్వ భూములను చకచకా కేటాయించే యంత్రాంగం.. ఒక గిరిజన తెగ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని స్థానిక ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. గిరిజన సంక్షేమం పేరుతో కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నామని చెప్పే ఏజెన్సీ అధికారులు, నాయకపోడు ప్రజల ఈ కనీస ధర్మబద్ధమైన కోరికను ఎందుకు పక్కనపెడుతున్నారో అర్థం కాని ప్రశ్నగా మారింది. ఈ నిర్లక్ష్యం వారి సంస్కృతిని క్రమంగా కాలగర్భంలో కలిపేసే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. "మాకు ఎవరి దానధర్మాలు అవసరం లేదు.. ఈ దేశ పౌరులుగా మా సంస్కృతిని కాపాడుకునే హక్కు మాకుంది. మా హక్కును మాకు అందించండి" అంటూ నాయకపోడు తెగ ప్రజలు తమ గళాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. తమ కులదేవుళ్లకు ఒక చిన్న గుడి నిర్మించుకునే స్వేచ్ఛను, ఏటా గిరిజన సాంప్రదాయబద్ధంగా జాతరను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ఒక శాశ్వత స్థలాన్ని శాశ్వతంగా కేటాయించాలని వారు ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది కేవలం భూమి కేటాయింపు సమస్య కాదు, ఒక ప్రాచీన తెగ ఉనికిని కాపాడే బాధ్యత అని అధికారులు గుర్తించాల్సి ఉంది. ఇప్పటికైనా భద్రాచలం ఐటీడీఏ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వ శాఖలు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏటా పునరావృతమవుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, నాయకపోడు గిరిజనులకు ఒక నిర్దిష్టమైన స్థలాన్ని కేటాయించాలి. తద్వారా ఆ అడవి బిడ్డల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చడమే కాకుండా, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా చొరవ చూపాలని నియోజకవర్గ ప్రజలు, పర్యావరణ-గిరిజన హక్కుల ప్రేమికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# బూర్గంపహాడ్‌లో ఉపాధిహామీ కూలీలకు పనిముట్ల పంపిణీ

❑ సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న చొరవ

బూర్గంపహాడ్, మే 22 (జన సంఘర్షణ)

గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు కనీస ఉపాధి కల్పిస్తూ, వారి ఆర్థిక భరోసాకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. ఈ పథకంలో భాగంగా భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. స్థానిక గ్రామ సర్పంచ్ మందా నాగరాజు , ఉప సర్పంచ్ గుండె వెంకన్న లబ్ధిదారులకు ఈ పనిముట్లను స్వయంగా పంపిణీ చేసి, క్షేత్రస్థాయిలో కూలీల అవసరాలను తీర్చడంలో తమ బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, స్థానికంగానే ఉపాధి లభించేలా గ్రామ అభివృద్ధి పనులను ప్రోత్సహించేందుకు 2006లో నాటి ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఈ చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేదల ఆకలి తీర్చిందని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కూడా పేదలు, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా ఎండల తీవ్రత విపరీతంగా ఉన్నందున, పనులకు వచ్చే కూలీలు తమ ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రజాప్రతినిధులు హితవు పలికారు. ఎండ దెబ్బ తగలకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో నీడ సౌకర్యంతో పాటు సమృద్ధిగా మంచినీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అధికారులు నిర్దేశించిన సమయ పాలన పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పనులు పూర్తి చేయాలని కూలీలకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న కూలీలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సంబంధిత మండల అధికారుల సమక్షంలో ఎంతో పారదర్శకంగా సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సిబ్బంది మరియు గ్రామ సచివాలయ ఉద్యోగులతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంజా సంతోష్ నియామకం


❑ భద్రాచలం గిరిజన గొంతుకకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
❑ స్వర్గీయ కుంజా సత్యవతి వారసత్వం.. ప్రజాసేవే లక్ష్యం
❑ గుత్తికోయల ఎస్టీ హోదా, 5 పంచాయతీల విలీనమే లక్ష్యం
❑ నమ్మకానికి దక్కిన ఉన్నత పదవి: తొమ్మిదేళ్ల నిబద్ధతకు గుర్తింపుగా కుంజా సంతోష్‌కు రాష్ట్ర స్థాయి పగ్గాలు



భద్రాచలం మే 22 (జన సంఘర్షణ)

భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ యువ నాయకులు కుంజా సంతోష్ గారిని 'బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి'గా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం సంచలన నిర్ణయం తీసుకుంది. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నుండి ఒక యువ గిరిజన నాయకుడికి రాష్ట్ర స్థాయి అత్యున్నత పదవి దక్కడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కుంజా సంతోష్‌కి రాజకీయాలు కొత్తేమీ కాదు. భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు స్వర్గీయ కుంజా సత్యవతి కుమారుడిగా ఆయనకు ప్రజాసేవ వారసత్వంగా లభించింది. తన తల్లి ఆశయాలను గుండెల్లో నింపుకుని, గత తొమ్మిది సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో ఆయన అత్యంత చురుగ్గా పనిచేస్తున్నారు. నియోజకవర్గంలోని గిరిజన, గిరిజనేతర వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, సామాజిక మరియు రాజకీయ కార్యక్రమాల్లో తనదైన విశేష శైలితో దూసుకుపోతున్నారు. గత తొమ్మిదేళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సంతోష్ ప్రస్థానాన్ని పరిశీలిస్తే, ఆయన కిందిస్థాయి నుండి నాయకుడిగా ఎదిగారు. 2017లో బీజేపీలో సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం, కాలక్రమేణా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా, ఆ తర్వాత భద్రాచలం బీజేపీ మీడియా ఇంచార్జ్‌గా ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన అంకితభావాన్ని గుర్తించిన అధిష్ఠానం గతంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం ఇవ్వగా, ఇప్పుడు ఏకంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించింది. ఈ ప్రతిష్టాత్మక నియామకంపై కుంజా సంతోష్ గారు స్పందిస్తూ.. తనకు లభించిన ఈ పదవిని కేవలం ఒక అధికార హోదాగా భావించడం లేదని, ఇదొక గొప్ప సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.గతంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను రవాణా, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా తిరిగి భద్రాచలం నియోజకవర్గంలోనే విలీనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంతోష్ స్పష్టం చేశారు. ఈ ఐదు పంచాయతీల పునఃవిలీనం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో, చట్టపరమైన మార్గాల ద్వారా తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనితో పాటు, ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యంత వెనుకబడిన వర్గంగా జీవిస్తున్న 'గుత్తికోయ' తెగ గిరిజనుల సంక్షేమంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులకు నోచుకోకుండా బతుకులీడుస్తున్న గుత్తికోయల సమగ్ర అభివృద్ధి కోసం, వారికి తెలంగాణ రాష్ట్రంలో 'ఎస్టీ హోదా' కల్పించాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని వివరించారు. ఇప్పటి వరకు తాను ఒక స్థానిక నాయకుడిగా కేవలం నియోజకవర్గ స్థాయిలోని ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పోరాటాలు చేశానని, ఇకపై తన పరిధి మరింత విస్తృతమైందని సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల గొంతుకగా మారి, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గిరిజన తండాలు, గూడాల సమగ్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, తనపై నమ్మకంతో ఈ పెద్ద బాధ్యతను అప్పగించిన బీజేపీ రాష్ట్ర, కేంద్ర పెద్దలకు ఆయన శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం నుండి ఒక నిబద్ధత గల యువ నాయకుడికి రాష్ట్ర స్థాయి పగ్గాలు అప్పగించడం ద్వారా బీజేపీ గిరిజన పక్షపాత పార్టీ అని మరోసారి నిరూపితమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కుంజా సంతోష్ గారి నియామకం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ శ్రేణులతో పాటు, స్థానిక గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నారు.

## జాన్కంపేట పీటీసీలో ఫైరింగ్ ట్రైనింగ్.. జాగ్రత్త




ఎడపల్లి/మే 22/(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల జాన్కంపేట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో రేపటి నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు 10 రోజులు పాటు ఫైరింగ్ శిక్షణ నిర్వహించినట్టు ఎడపల్లి ఎస్సై ముత్యాల రామ తెలిపారు. పి టి సి పరిసరాల ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ శిక్షణ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ నేపథంలో గ్రామస్తులు, పశువుల కాపర్లు , రైతులు పిటిసి వైపు వెళ్లవద్దని ఆమె హెచ్చరించారు.

## అంతర్ జిల్లా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల ముఠా అరెస్ట్: సీపీ




నిజామాబాద్ /మే 22/(జన సంఘర్షణ)
నిజాంబాద్ గత రెండేళ్లుగా పలు జిల్లాలలో ట్రాన్స్ ఫార్మర్లను పాడు చేస్తున్న, వాటిలోని రాగి కాయిల్ ను దుంగిలిస్తున్న అంతర్ జిల్లాల ముఠాను పోలీసులు చాకచకంగా పట్టుకు న్నారని నిజాంబాద్ పోలీసు కమిషనర్ సి పి. సాయి చైతన్య శుక్రవారం తెలిపారు. ఐదుగురు దొంగలను, దొంగలించిన సొత్తును కోనుగోలు చేస్తున్న ఇద్దరు వ్యాపారులను అరెస్ట్ చేశామని, మరో ఇద్దరిని పరారీలో ఉన్నారని వెల్లడించారు.

## తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా



హైదరాబాద్/మే 22/(జన సంఘర్షణ)
తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి పంపారు. తనకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసినట్లు మురళి ఈ సందర్భంగా తెలిపారు.


## పెంటాఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి.




బోధన్ పెంటాఖుర్దు/మే 22/(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా మండలం బోధన్ పెంటాఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతు న్నాయనే ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పాఠశాల ప్రాంగణాన్ని కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో మద్యం సేవించడానికి ఉపయోగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అలాగే బీరు సీసాలను పగులగొట్టి పాఠశాల ఆవరణను అపరిశుభ్రంగా మార్చుతున్నారని ఆరోపిస్తున్నారు. విద్యార్థులు చదువుకునే ప్రదేశాన్ని ఇష్టానుసారంగా వాడుకోవడం వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే చిన్నారులు పగిలిన గాజు ముక్కల మధ్య నడవాల్సి వస్తోందని చెప్పారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది సంబంధిత అధికారులను వెంటనే స్పందించి పాఠశాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రాత్రి సమయంలో పర్యవేక్షణ పెంచడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అవసరమైతే పోలీసు గస్తీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు, పోలీసు శాఖ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ ఇళ్లల్లో ఏసీబీ తనిఖీలు

- ఆయన అక్రమ ఆస్తులు 100 కోట్లు



మేడ్చల్ రంగారెడ్డి/మే 22/(జన సంఘర్షణ)
నాలుగు రోజుల క్రితమే జలమండలి జిఎం కుమార్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నట్లు ఏసీబీ సోదాలు బయటపడింది. 100 కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు కూడా పెట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. తాజాగా ఓ జిల్లాకే డిప్యూటీ కలెక్టర్ ఇంట్లో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు కొనసాగిస్తున్నారు.మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ నివాసాల్లో ఏసీబీ తనిఖీలు చేస్తోంది. వంశీ మోహన్ కు చెందిన ఎనిమిది ఇండ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను వంశీ మోహన్ భారీ ఎత్తున స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అతనిపై ఏసీబీ అక్రమాస్తుల కేసును నమోదు చేసి తనిఖీలు నిర్వహిస్తోంది.డిప్యూటీ కలెక్టర్ నివాసంలో ఏసీబీ తనిఖీల దృశ్యం, పింక్ కలర్ టీ షర్ట్ లో డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్శేరిలింగంపల్లిలోనేగాక పలు ఇతర ప్రాంతాల్లో పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన మామ పేరుపై భూమిని రిజిస్ట్రేషన్ చేయించి, ఆ తర్వాత ఓ రియల్టర్ కు ధారాదత్తం చేశారనే అభియోగాలను ఎదుర్కుంటున్నారు. ఏసీబీ అధికారులు తనికీలు నిర్వహిస్తున్నవనస్థలిపురంలోని వంశీ మోహన్ ఇల్లుఈ పరిణామాల్లోనే ఓ రియల్టర్ నుంచి వంశీ మోహన్ పది ప్లాట్లను గిఫ్ట్ డీడ్ రూపంలో తీసుకున్నట్లు ఏసీబీ గుర్తించినట్లు తెలుస్తోంది. వందలాది కోట్ల రూపాయల ఆస్తులను వంశీ మోహన్ పోగేసినట్లు ఏసీబీ గుర్తించింది. ఏసీబీ తనిఖీలకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి చావు బ్రతుకుల్లో మరో నిండు ప్రాణం

- లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యక్తులతో విద్యుత్ మరమ్మత్తులు.
- కరెంటు కంభ ఎక్కేది ఒకరైతే? జీతాలు తీసుకునేది మరొకరు.
- నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులను విధుల నుండి తొలగించాలి.
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గోవింద్ పల్లి గ్రామస్తుల డిమాండ్.
- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగేష్.
- రోజుకు లక్షల్లో ఆసుపత్రి బిల్లు బాధిత కుటుంబం సహాయం కోసం ఎదురుచూపు.

నిజామాబాద్ ధర్పల్లి/మే 22/(జనసంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని గోవింద్ పల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తరచూ విద్యుత్ ఘాతానికి ఎక్కడో ఒకచోట అగైత్యాలు జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులలో చలనం లేకపోవడం శోచనీయం. విద్యుత్ అధికారులు వివిధ మండలాలలో ప్రైవేట్ హెల్పర్లను నియమించుకొని, చిల్లర డబ్బులను ఎరగా చూపి విద్యుత్ కార్యాచరణలో కాలం వెళ్లబుచ్చుతున్నారు. లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యక్తులతో విద్యుత్ పనులు చేయించడం పట్ల సర్వత్ర విద్యుత్ శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఎంతో ప్రమాదకరమైన విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి అభాగ్యులు బలి అవుతున్నారు. ఇదే కోణంలో గోవింద్ పల్లి గ్రామానికి చెందిన కనకం నాగేష్ ధర్పల్లి మండలానికి చెందిన విద్యుత్ శాఖ ప్రభుత్వ ఉద్యోగి అయినటువంటి లైన్మెన్ ప్రవీణ్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఉంది. అదే గోవింద్ పల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరు ధర్పల్లి లైన్మెన్ నిర్లక్ష్యానికి కొద్దిపాటి ప్రమాదంతో బయటపడ్డారు. ఆ ఘటన మరువక ముందే మరో నిండు ప్రాణం బలి అవ్వాల్సిన పరిస్థితి నెలకొన్నది. లైన్మెన్ గోవింద్ పల్లి గ్రామానికి ఎల్సి ఇచ్చినట్టే ఇచ్చి మరల కరెంటు సరఫరాను కొనసాగించడంతో లైన్మెన్ ఎల్ సి ఇచ్చాడనే భరోసాతో కనకం నాగేష్ కరెంటు స్తంభం ఎక్కి మరమ్మత్తులు చేయగా ఒక్కసారిగా కరెంటు స్తంభానికి కరెంటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిన కనకం నాగేష్ను ఆయనతోపాటు ఉన్నటువంటి కర్రోల్ల శ్రీనివాస్ హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి చేయి దాటడంతో పరిశీలించిన వైద్యులు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం. కనకం నాగేష్ ప్రస్తుత పరిస్థితిని గమనించిన గోవింద్ పల్లి గ్రామస్తులు నిన్న రాత్రి ధర్పల్లి సబ్‌స్టేషన్ ను ముట్టడించారు. తదుపరి రోడ్డుపై న్యాయం కోసం బైటయించారు. విద్యుత్ సబ్‌స్టేషన్లో స్థానికంగా ఉన్నటువంటి కిరణ్ ను వివరణ కోరగా ఆయన గోవింద్ పల్లి గ్రామానికి లైన్మెన్ ప్రవీణ్ ఎల్ సి అడగడంతో ఎల్సి ఇచ్చినట్లు ఒప్పుకోవడం జరిగింది. కొన్ని గంటలు గడుస్తున్న సమయంలో సబ్‌స్టేషన్కు చేరుకున్న లైన్మెన్ ప్రవీణ్ కుమార్ ను వివరణ అడగగా ఆయన అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తికి ఎల్సి ఇచ్చినట్లు బహిరంగంగా గోవింద్ పల్లి గ్రామస్తుల ముందర ఒప్పుకోవడం జరిగింది. అందుబాటులో లేకుంటే విద్యుత్ శాఖ నియమ నిబంధనలు ప్రక్కన పెట్టి ఇష్టాను సారంగా వ్యవహరించడమే కాక ప్రైవేటు వ్యక్తులకు ఎల్సీ ఇవ్వడం పట్ల గ్రామస్తులు ఆరా తీశారు. ధర్పల్లి మండలం విద్యుత్ శాఖ రూప్ సాయిని ఈ ఘటనపై వివరణ అడగగా జరిగిన చిన్న సంఘటనపై పెద్దగా చేయడం ఏంటి అని ప్రశ్నిస్తూనే వాగ్వాదానికి దిగడం ఆయన కింది స్థాయి ఉద్యోగుల తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నట్లుగా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సబ్ స్టేషన్ లో వాచ్మెన్ గా కొనసాగుతున్న కిరణ్ ను సబ్‌స్టేషన్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తించడానికి కావలసిన అర్హతలు లేకుండానే ఆపరేటర్ గా కొనసాగించడం పై గ్రామస్తులు మండిపడ్డారు. ఉద్యోగులు లేకపోవడంతో సబ్‌స్టేషన్లో వాచ్మెన్ గా కొనసాగించే కిరణ్ ను ఆపరేటర్ గా కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఆయన సిబ్బంది లైన్మెన్ ప్రవీణ్ ఎల్ సి తీసుకోవడం లేదని అనడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తరచుగా గోవింద్ పల్లి గ్రామంలోని ప్రైవేట్ హెల్పర్ గంగయ్య కు ధర్పల్లి



విద్యుత్ శాఖ లైన్మెన్ ప్రవీణ్ కుమార్ ఎల్ సి ఇచ్చేవాడని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం. గోవింద్ పల్లి గ్రామంలో గంగయ్య లైన్మెన్ ప్రవీణ్ కుమార్ ను సంప్రదించి ఎల్ సి తీసుకునే వాడని గతంలో కూడా గంగయ్య కు ప్రవీణ్ తెలిసి ఇచ్చినట్లే ఇచ్చి కరెంటు స్తంభానికి కరెంటును సరఫరా చేయడంతో విద్యుత్ ఘాతానికి గురై ప్రమాదం నుండి బయటపడ్డారని గంగయ్య వివరణ ఇచ్చారు. లైన్మెన్ ప్రవీణ్ విద్యుత్ నిర్లక్ష్యం కారణంగా గతంలోనూ ముగ్గురు వ్యక్తులు చనిపోయినట్లు తెలుస్తోంది. లైన్మెన్ ప్రవీణ్ కు మతిస్థిమితం బాగాలేదని అందుకే ఎల్ సి ఇచ్చినట్లే ఇచ్చి మరల కరెంటు సప్లై చేయడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గంగయ్య ఇచ్చిన సమాచారం. ధర్పల్లి విద్యుత్ శాఖ అధికారులు ఏఈ రూప్ సాయి, లైన్మెన్ ప్రవీణ్ కుమార్, వాచ్మెన్ ఆపరేటర్ కిరణ్ నిర్లక్ష్యంపై ఉన్నత విద్యుత్ అధికారులు విధుల నుండి సస్పెండ్ చేసి మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటూ నాగేష్ కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా గ్రామస్తుల డిమాండ్. కనకం నాగేష్,భార్య లక్ష్మన ఒక సంవత్సరం పాప ఉన్నారని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడం చేత భార్య లక్ష్మన భర్త నాగేష్ యశోద ఆసుపత్రి ఒక రోజు ఖర్చులు ఒక లక్ష రూపాయలు కావడంతో తమ కుటుంబాన్ని దయా హృదయంతో ఆదుకోవాల్సిందిగా వేడుకుంటున్నారు.


# ఏసిబికి పట్టుపడ్డ నర్సాపూర్ ఏడిఈ రమణారెడ్డి

**కాంట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి**

మెదక్ నర్సాపూర్/మే22/(జన సంఘర్షణ)
నాలుగు రోజుల క్రితం జలమండలిలో పనిచేస్తున్న జనరల్ మేనేజర్ సాగర్ ఆదాయం నుంచి ఆస్తులు కూడా పెట్టుకున్నాడు అన్న ఆరోపణపై ఎసిబి సోదాలు నిర్వహించారు. 100 కోట్ల రూపాయల అక్రమ సంపాదన సంపాదించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన ఇంకా మరవకముందే శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ఇంట్లో ఇంకా ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా మరొక పక్క మెదక్ జిల్లా నర్సాపూర్ ఏ డి ఈ రమణారెడ్డి ఓ కాంట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఓ కాంట్రాక్టర్ బిల్లు చేయించడానికి 25వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు కార్యాలయం తో పాటు ఏడిఈ నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి.

**వారం రోజుల్లో ఏసీబీకి భారీ తిమంగళాలు**

ఈ వారం రోజుల్లోనే ఏసీబీ అధికారుల దాడుల్లో భారీ తిమంగళాలు చిక్కినాయి. వారం రోజుల క్రితం జలమండలి జిఎంగా పనిచేస్తున్న కుమార్ ఆదాయం నుంచి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణపై ఏసీబీ అధికారులు దాడులు చేయగా కట్టలకొద్దీ నోట్లు, కిలోల కొద్దీ బంగారం, వెండి, స్థిరాస్తులు పట్టుబడ్డాయి. ఇది జరిగిన శుక్రవారం ఉదయం మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ఆదాయం నుంచి ఆస్తులు కూడా పెట్టుకున్నారు అన్న ఆరోపణపై ఎసిబి అధికారులు దాడులు చెయ్యగా డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ఇంట్లో భారీ ఎత్తున నగదు, నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. వందల కోట్ల విలువ చేసి స్థిరాస్తులు సంపాదించుకున్నట్లు ఎసిబి. మరొక పక్క డిప్యూటీ కలెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా, మెదక్ జిల్లా నర్సాపూర్ ట్రాన్స్కో శాఖలో పనిచేసే ఏడిఈ రమణారెడ్డి పట్టుబడ్డారు. ఈ ఏడాది 5 నెలల నుంచి ప్రతి



నెల పద్దుల సంఖ్యలో అవినీతికి రుచి మరిగి లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కి జైలు పాలయ్యారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌పై దుష్ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు - హెచ్చరిక

హైదరాబాద్/మే 22/(జన సంఘర్షణ)
బండి సంజయ్‌కి సంబంధించిన వ్యవహారంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలను, సంఘాన్ని అనవసరంగా వివాదాల్లోకి లాగుతూ కొన్ని మీడియా సంస్థలు బద్నాం చేయడానికి ప్రయత్నించడంపై ఆర్ఎస్ఎస్ తెలంగాణ, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది.సదరు వ్యవహారంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జీ, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీల పేర్లను ప్రస్తావించడం, వారికి బండి సంజయ్ తో ఆర్థిక లావాదేవిలు ఉన్నాయని, అందుకే వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారంటూ అసత్య నిరాధార కథనాలు అల్లి కొన్ని మీడియా వర్గాలు వాస్తవ విరుద్ధమైన అంశాలను ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సమాజంలో నిరంతరం నిస్వార్థంగా, ప్రజా సేవలో నిమగ్నమయ్యే లబ్ధ ప్రతిష్ఠ కలిగిన కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కొన్ని మీడియా సంస్థలు ఉద్దేశపూర్వకంగా ఈ దుష్ప్రచారానికి ఒడిగట్టారు.




ఇలాంటి నిరాధారమైన వార్తలతో సంఘాన్ని. కార్యకర్తలను బద్నాం చేయాలని చూస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరుగుతోంది. బీజేపీ అంతర్గత వ్యవహారాలతో ఆర్ఎస్ఎస్ కు సంబంధం లేదు:భారతీయ జనతా పార్టీ అంతర్గత, సంస్థాగత వ్యవహారాలకు సంబంధించినంతవరకు... ఇక్కడి రాష్ట్ర బీజేపీ వ్యవహారాలను నేరుగా బీజేపీ కేంద్ర నాయకత్వం మాత్రమే పర్యవేక్షిస్తుంది సమన్వయం చేస్తుంది. ఇందులో ఇక్కడి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాష్ట్ర శాఖకు ఎలాంటి ప్రత్యక్ష జోక్యం ఉండదు అని ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు గుర్తు చేశారు.వాస్తవాలు ఇలా ఉంటే, కనీస విచక్షణ లేకుండా కొన్ని మీడియా సంస్థలు బండి సంజయ్ కి సంఘ కార్యకర్తలకు ఆర్థిక వ్యవహారాలు ఉన్నాయంటూ, అందుకే ఆయన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారంటూ నిరాధారమైన తప్పుడు కథనాలు... ఆర్ఎస్ఎసు అంటగడుతూ సంస్థ ప్రతిష్టను దెబ్బతీయాలని చూడటం దురదృష్టకరం, మీడియా ద్వారా సమాజానికి వాస్తవ విషయాలను అందించాల్సింది పోయి తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నిలిపివేయాలని, లేనిపక్షంలో సదరు వ్యక్తులు చట్టప్రకారం న్యాయపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేయడం జరుగుతోందికట్ట రాజగోపాల్ ప్రాంత ప్రచార ప్రముఖ హెచ్చరించారు

# స్నానం చేయమన్నందుకు ఏకంగా బావిలోకి దూకింది..ఈ అసాధ్యురాలు



ఆసిఫాబాద్,/ మే 21/(జన సంఘర్షణ

స్నానం చేయనందుకు తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందిన ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని బుధవారం ఆత్మహత్యాయత్నం చేసింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బావిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. అయితే బావిలో దూకగానే ప్రాణభయంతో కేకలు వేసింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ తర్వాత.. చేయకుండా అదే పనిగా ఫోన్ చూస్తున్న కూతురిని ఓ తల్లి మందలించింది. అంతే మనస్తాపానికి గురై ఓ బాలిక బావిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో సమాయానికి సంఘటనా స్థలానికి చేరుకుని బాలికను రక్షించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం వెలుగు చూసింది. ఎస్‌హెచ్‌వో బాలాజీ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్‌నగర్‌లో స్వర్ణలత, పోచీరాం దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి కుమార్తె సాత్విక (17) ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసింది. ఈ ఏడాది సెకండ్ ఇయర్‌లోకి వెళ్లబోతుంది. అయితే బుధవారం ఇంట్లో కూర్చుని ఫోన్ చూస్తున్న సాత్వికను స్నానం చేయమని కుటుంబ సభ్యులు కాస్త గట్టిగా మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక.. కోపంతో పక్క వీధి బజార్‌వాడిలోని బావి వద్దకు పరుగెత్తుకు వెళ్లి అందులో దూకింది. అయితే ప్రాణ భయంతో బాలిక నీటిలో కొట్టుకుంటూ కేకలు వేయడంతో గమనించిన కాలనీవాసులు వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు.స్పందించిన ఎస్‌హెచ్‌వో పోలీసులు వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి సంఘటనా స్థలానికి తరలించారు. ఫైర్ ఫైటర్ నరేష్, ఫైర్‌మెన్ రాము, చోదకుడు ప్రవీణ్‌కుమార్‌లు తాడు సాయంతో బావిలో దిగి బాలికకు రక్షణ జాకెట్ తొడిగి బయటకు లాగారు. సకాలంలో స్పందించి బాలిక ప్రాణాలు కాపాడిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బందిని కాలనీ ప్రజలు, ఉన్నతాధికారులు అభినందించారు. చిన్న విషయానికే బావిలో దూకిన బాలికకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ ఘటనలో బాలిక కాలికి గాయమవడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# అంతరాష్ట్ర గంజాయి పట్టివేత

- ఒకటి పాయింట్ 50 కోట్ల విలువైన 300 కిలోల గంజాయి పట్టివేత
- రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




జన సంఘర్షణ 22-5-2026

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్ సూచనల మేరకు తేదీ 21 5 2026 నా మధ్యాహ్నం అశ్వరావుపేట ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా అశ్వరావుపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ జాయింట్ రైడ్ లో నలుగురు సభ్యుల అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠాను పట్టుకొని సుమారు రూ ఒకటి పాయింట్ 50 కోట్ల విలువైన 300 కిలోల భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలలో భాగంగా పోలీసులు ఆర్జే జీరో సిక్స్ డి 9546 నెంబరు గల మారుతి బలేను కారు మరియు ఆర్ జె ఫైవ్ వన్ జి ఏ జీరో ఫోర్ సిక్స్ ఫోర్ నెంబర్ గల టాటా లారీని అశ్వరావుపేట ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద జీలుగుమిల్లి గ్రామం వైపు నుండి అశ్వరావుపేట గ్రామం వైపుకు వస్తున్న సమయంలో ఆపి తనిఖీ చేశారు వాహనాలను పరిశీలించగా బలెనో కారు డిక్కీలో ఒక్కొక్కటి 10 కిలోల బరువు ఉన్న 25 గంజాయి ప్యాకెట్లు దాచినట్లు గుర్తించారు బ్రౌన్ కలర్ ప్లాస్టర్ టేపుతో చుట్టబడి ఉన్న మొత్తం 30 ప్యాకెట్లలో 300 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కింది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజేష్ పూరి రాజస్థాన్ రాష్ట్రం కార్ డ్రైవర్ ట్రాన్స్పోర్టర్ కమలేశ్ శర్మ రాజస్థాన్ రాష్ట్రం ట్రాన్స్పోర్టర్ రమేష్ చంద్ర బలై రాజస్థాన్ రాష్ట్రం ట్రాన్స్పోర్ట్ విధారణలో నిందితులు ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని ముంచింగి పుట్టు అటవీ ప్రాంతంలో క్రింది వ్యక్తుల వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారు ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి వంతాల కృష్ణ విజయ్ కృష్ణ ఎస్ఆర్ జిల్లా ఏపీ సప్లయర్ విక్కీ నివాసం బాలిమేల ప్రాంతం ఒరిస్సా రాష్ట్రం సప్లయర్ అనంతరం ఆ గంజాయిని రాజస్థాన్ రాష్ట్రానికి తరలించి గోపాల్ బిల్ రాజస్థాన్ రాష్ట్రం రిసీవర్ అను వ్యక్తికి అధిక ధరలకు విక్రయించి అక్రమంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో రవాణా చేస్తున్నట్లు వెల్లడించారు పోలీసులు ఈ కేసులో కింది వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు టాటా లారీ నంబర్ ఆర్ జె 51 జిఏ 0464 మారుతి బలెనో కారు నెంబర్ ఆర్ జె జీరో సిక్స్ సిడి 9546 నేరానికి ఉపయోగించిన నాలుగు మొబైల్ ఫోన్లో 300 కిలోల గంజాయి ఈ ఘటనపై ఎన్డిపిఎస్ చట్టంలో నీ సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠాలో ఇంకా సంబంధం ఉన్న ఇతర నిందితులను గుర్తించి పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు ఈ భారీ గంజాయి రవాణాను అడ్డుకొని కేసును చేదించిన అశ్వరావుపేట పోలీస్ సిబ్బంది, స్టార్ స్పోర్ట్స్ టీం సిబ్బంది సేవలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు.


# మద్నూర్ మండల సమాఖ్య ప్రతినిధులకు శిక్షణ



మద్నూర్/మే 22/(జన సంఘర్షణ)

మద్నూర్ మండలంలోని మండల మహిళా సమాఖ్య (ఐకేపీ) కార్యాలయంలో గ్రామ సంఘం అధ్యక్షులకు సీనియర్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సిఆర్‌పిలు) శ్రుతి , శారద, రెండు రోజులు శిక్షణ ఇచ్చారు. మొదటిరోజు శిక్షణలో మండల సమాఖ్య శాసనాత్మక బాధ్యతలు, ఉప కమిటీల పనితీరు, సర్వ సభ్య సమావేశం, సామాజిక సమీకరణ, ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం, బ్యాంక్ లోన్ రుణ మేలా అవగాహన కల్పించారు.రెండవ రోజు శిక్షణలో మండల సమాఖ్య సమావేశం నిర్వహించి మీటింగ్ లో చర్చించవలసిన అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో చేపట్టే కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.... మద్నూర్ మండల సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, మండల సమాఖ్య ఏపియం జగదీష్ కుమార్, సీసీ లు.. అకౌంటెంట్ నర్సింగ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




కామారెడ్డి మద్నూర్ మండల్/మే 22/(జన సంఘర్షణ)

మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో శుక్రవారం మద్నూర్ ఎస్సై మోహన్ రెడ్డి సైబర్ నేరాలపై బ్యాంకు కస్టమర్లకు అవగాహన కల్పించారు. ఎవరైనా ఫోన్ చేస్తే ఓటిపి నంబర్ ఎవరికి చెప్పకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలతో పాటు పాలు రకాలు జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని పేర్కొన్నారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాదక ద్రవ్యాల నిర్మూలన, కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం మద్నూర్ సబ్-ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్ మంచ తిరుపత, శేషరావు పిసిలు, ప్రభాకర్ సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం ప్రజలకు ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్స్వాడ షి టీమ్ అనిల్, పార్వతి బ్లూ కోట్స్ పిసిఎస్ ఓంకార్, పరుశురాం హేమాద్రి, బ్యాంక్ మేనేజర్ నవీన్, బ్యాంక్ సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బ్యాంక్ కస్టమర్స్ పాల్గొన్నారు.

# డోంగ్లీ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు






డోంగ్లీ మండలం/మే 22/(జన సంఘర్షణ)

ఈరోజు డోంగ్లీ మండలంలోని మదన్ హిప్పర్గా గ్రామం నుంచి సిర్పూర్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, మదన్ హిప్పర్గా గ్రామంలో ఐకేఎఫ్ భవనం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం మదన్ హిప్పర్గా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల సంక్షేమంఅభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు.

## ఇసకాసురుల పాలిట 'సింహస్వప్నం' బోధన్ తహసిల్దార్ విఠల్!



బోధన్/మే 22/(జనసంఘర్షణ)

బోధన్ మండల తహసిల్దార్‌గా విఠల్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇసుక మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అక్రమ ఇసుక రవాణాపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. నిఖార్సైన వర్క్‌హాలిక్‌గా, అంకితభావం గల అధికారిగా పేరు తెచ్చుకున్న విఠల్.. అర్ధరాత్రి వేళల్లో సైతం సమాచారం అందడమే ఆలస్యం, రెవెన్యూ బృందంతో రంగంలోకి దిగిపోతున్నారు. పక్కా సమాచారంతో ఇసుక డంపింగ్‌లను సీజ్ చేయడం, అక్రమ టిప్పర్లు, ట్రాక్టర్లను పట్టుకుంటూ తన విధిని 100% బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారు. సమయపాలన లేకుండా, అలసట ఎరుగక శ్రమిస్తూ ఇసకాసురుల ఆట కట్టిస్తున్న తహసిల్దార్ విఠల్ పనితీరును, బాధ్యతాయుతమైన శైలిని చూసి స్థానిక ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందన



హైదరాబాద్/మే 22/(జన సంఘర్షణ)

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (చీ×మీా) కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్లో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడులు పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నెంబర్ వన్గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్లో గుజరాత్ లోని ఐకేడీఆర్‌సీ నెంబర్ వన్ స్థానంలో ఉంది. సెకండ్ ప్లేస్‌లో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో ఉంది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95% మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడు ఏండ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడులు చేసి రికార్డు నెలకొల్పింది.

## కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు రాష్ట్ర సమస్యలు, అవసరాలను తెలియజేశాను




హైదరాబాద్/మే 22/(జన సంఘర్షణ)

హైదరాబాద్‌లో జరిగిన దక్షిణ రాష్ట్రాల ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనప్రాంతీయ సదస్సులో పాల్గొన్నాను. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు రాష్ట్ర సమస్యలు, అవసరాలను తెలియజేశాను. రాష్ట్రాలపై 40 శాతం భారం మోపకుండా, గతంలో మాదిరిగా కేంద్రం 100 శాతం నిధులను భరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న చట్టాలకు సవరణలు చేయాలని కోరారు. యూనియన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## రేపు యాదగిరిగుట్టకు సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్/(మే 22/(జన సంఘర్షణ)

ఉ. 8.45కు లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకోనున్న రేవంత్ వేద పాఠశాల నిర్మాణం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి. పలు మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్య విజయంతో చెయ్యాలని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో లంబాడ ప్రజాప్రతినిధుల బృందం కలిసింది



హైదరాబాద్/మే 22/(జనసంఘర్షణ)

లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో "సంత్ సేవాలాల్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణ గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్య నాయక్ ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

**పట్టించుకోని అధికారులు**

**ఆవేదన వ్యక్తం చేసిన భాస్కర్ రెడ్డి**



**కూకట్పల్లి/ :**
ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీ రోడ్ నెంబర్--2లో గత మూడు రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రోడ్డంతా మురుగు నీటితో నిండిపోవడంతో కాలనీవాసులు దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలుమార్లు సంబంధిత అధికారులకు బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు

**- సీఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగ్ రావు**

**-పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్**



**కీసర / :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కనీస వేతనాల పెంపుదలలో శాస్త్రీయత లేదని సీఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగ్ రావు విమర్శించారు. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం వేతనాల సవరణ చేపట్టడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులు, కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టడం తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కనీస వేతనాలను మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలు అనే మూడు జోన్లుగా విభజించి వేర్వేరుగా ప్రకటించడం, అలాగే బేసిక్ కరువుభత్యం (డీఏ)ను సరైన రీతిలో పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన స్పష్టం చేశారు.2020--21 సంవత్సరంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సలహామండలి బోర్డు అన్స్కిల్డ్ కార్మికుడికి రూ.18,019 కనీస వేతనం ఇవ్వాలని సిఫార్సు చేసిందని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా రూ.16,000 మాత్రమే ప్రకటించడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు.1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రోయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులు, పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకుంటే శాస్త్రీయంగా కనీస వేతనం రూ.32,000 ఉండాల్సి ఉంటుందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కనీస వేతనాన్ని రూ.26,000గా నిర్ణయించి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం వద్ద డిమాండ్ చేస్తున్నామని బంగారు నర్సింగ్ రావు తెలిపారు.కార్మిక సంఘాల డిమాండ్లు, సలహామండలి సిఫార్సులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ప్రకటించిన వేతనాల పెంపును వెంటనే సవరించాలని ఆయన కోరారు.

# అధిక జ్యేష్ఠ పౌర్ణమి మహోత్సవాలకు భక్తులకు ఆహ్వానం

**-ఈనెల 31న హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో**

**విశేష ధార్మిక కార్యక్రమాలు**



**కీసర / :**
వెంకులోనిగుట్టలో వెలసిన పవి త్రక్షేత్రమైన హేమాద్రి శ్రీ వేంక టేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 31వ తేదీ ఆదివారం అధిక జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా విశేష ఆధ్యా త్మిక, ధార్మిక కార్యక్రమాలు ఘనం గా నిర్వహించనున్నట్లు దేవస్థాన చైర్మన్, ట్రస్ట్ సభ్యులు శ్రీమాన్ కందాడి హన్మంత్ రెడ్డి తెలిపారు. అధికమాసంలో వచ్చే అధిక జ్యేష్ఠ పౌర్ణమికి హిందూ ధర్మంలో విశిష్టమైన స్థానం ఉందని, ఈ పుణ్యది నాన శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధల తో ఆరాధించడం ద్వారా అపా రమైన పుణ్యఫలాలు, ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యాలు లభిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు. గిరి ప్రదక్షిణలు, దానధర్మాలు, తీర్థస్నానాలు నిర్వహించడం ద్వారా భక్తులు విశేష ఫలితాలు పొందుతారని చెప్పారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని దేవస్థానంలో స్వామివారి విశేష అర్చనలు, పల్లకి సేవ, భజన కార్యక్రమాలు, గిరి ప్రదక్షిణ, తీర్థ ప్రసాదాల పంపిణీ తదితర కార్యక్రమాలు భక్తి వైభవాలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటలకు గిరి ప్రదక్షిణ ప్రారంభం కానుండగా, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందాలని, పల్లకి సేవ, ప్రత్యేక అర్చనల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి హేమాద్రీశుడి అనుగ్రహం పొందవలసిందిగా దేవస్థాన కమిటీ ఆహ్వానించింది.ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దేవస్థాన చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి కోరారు.

# గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ

- ఆధునిక భారత్ కు పునాదులు వేసిన మహోన్నతుడు
- కోసం దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయుడు
- కాంగ్రెస్ నేత బొమ్మగోని చైతన్య గౌడ్
- రాజీవ్ గాంధీ వర్ధంతి.. కాంగ్రెస్ నాయకుల నివాళులు







**ఉప్పల్ :**
మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని ,చివరకు పార్టీ కోసం దేశం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప మహనీయుడు అని ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగోని చైతన్య గౌడ్ కొనియాడారు. దేశం కోసం ఆయన చేపట్టిన కీలక అంశాలను గుర్తు చేస్తూ వారు పార్టీ బలోపేతం కోసం జీవించిన విధానాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మగోని చైతన్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మగోని చైతన్య గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నవ భారత నిర్మాణం కోసం, యువతకు ఓటు హక్కు కల్పించి వారి సాధికారత కోసం ఆయన చూపిన దూరదృష్టి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, దేశ ప్రగతి కోసం, ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా కావు అని కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశ సాంకేతిక, డిజిటల్ విప్లవానికి ఆద్యుడని కొనియాడారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చారని, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన దార్శనికుడని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం, లౌకికవాద సూత్రాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ గారి ఆశయాల సాధనలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రజా సేవకు నిరంతరం పునరంకితమౌదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిలుక నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, బీసీ సెల్ అధ్యక్షులు దండుగుల శంకర్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మొయినుద్దీన్(మాము), సీనియర్ నాయకులు నారోజు రాధాకృష్ణ,బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గండికోట భరత్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పూర్ణ,సోషల్ మీడియా ప్రతినిధి బిఎం కిరణ్, దుర్గాప్రసాద్, సుదర్శన్,శరత్ బాబు, రవితేజ, ప్రవీణ్,సురేష్,హేమంత్, రేవంత్, ప్రభు,హరి,బషీర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్లో అత్యాధునిక 'రోబోటిక్ సర్జరీ',

- ఎంఆర్ లినాక్ సాంకేతికతతో
- చిన్న రంధ్రాల ద్వారానే క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలు
- ఆరోగ్యకరమైన కణాలకు హాని లేకుండా రేడియేషన్ థెరపీ
- క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు
- పర్మనెంట్ కొలోస్టమీ అవసరం లేని సరికొత్త విధానం



**హనుమకొండ :**
క్యాన్సర్ చికిత్సా రంగంలో వస్తున్న సాంకేతిక ఆవిష్కరణలు రోగులకు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయని యశోదా హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) నిపుణులు వెల్లడించారు. ముఖ్యంగా రోబోటిక్ సర్జరీ, "ఎంఆర్ లినాక్" రేడియేషన్ టెక్నాలజీలు క్యాన్సర్ వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. శుక్రవారం హన్మకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ రేడియేషన్ ఆంకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ఇ. రాజేష్ గౌడ్ ఈ అత్యాధునిక చికిత్సా విధానాల వివరాలను వెల్లడించారు.

**8 ఎంఎం చిన్న రంధ్రాలతోనే రోబోటిక్ సర్జరీ :**
గతంలో లాగా పెద్ద కోతలు లేకుండా, కేవలం 8 ఎంఎం చిన్న రంధ్రాల ద్వారా హై-డెఫినిషన్ 3డి విజన్, మనిషి చేతి కదలికలను అనుకరించే ప్రిస్టేడ్ ఇన్స్ట్రుమెంట్స్ సాయంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత ఖచ్చితత్వంతో చేయవచ్చని డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు.

**మహిళల క్యాన్సర్లు :**
గర్భాశయ, అండాశయ క్యాన్సర్లలో 'రాడికల్ హిస్టరెక్టమీ' వంటి సర్జరీలను సురక్షితంగా చేయవచ్చును. దీనివల్ల గతంలో 4--5 రోజులు ఉండాల్సిన హాస్పిటల్ స్టే, ఇప్పుడు ఖచ్చితంగా 24 గంటలకే పరిమితమైంది.యూరాలజీ, కిడ్నీ క్యాన్సర్లు : ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో నరాలు దెబ్బతినకుండా కాపాడటం ద్వారా రోగి జీవన నాణ్యత మెరుగవుతుంది. కిడ్నీ క్యాన్సర్లలో పూర్తి కిడ్నీ తీసేయకుండా కేవలం ట్యూమర్ను మాత్రమే తొలగించే (పార్టీల నేఫ్రేక్టోమి) సదుపాయం లభిస్తుంది. మంచి ప్రయోజనాలతో పాటు తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం, చిన్న మచ్చలు ఏర్పడటంతో పాటు రోగులు అత్యంత వేగంగా కోలుకుని తమ పనుల్లో చేరిపోవచ్చును.కోలోరెక్టల్ క్యాన్సర్ చికిత్సలో స్మార్ట్ సాంకేతికత కోలోరెక్టల్ (పెద్దపేగు) క్యాన్సర్లలో కూడా ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చిందని వైద్యులు తెలిపారు. ట్యూమర్ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు రోగులకు పర్మనెంట్ కొలోస్టమీ (కృత్రిమ మలద్వారం) అవసరం లేకుండా చేయగలుగుతున్నామని వివరించారు. ఇందులో వాడే 'స్మార్ట్ స్టాప్లర్' టెక్నాలజీ ద్వారా పేగు చివరలను (బౌల్ ఎండ్స్) మరింత సురక్షితంగా కలపవచ్చని, దీనివల్ల లీకేజ్ ప్రమాదం తప్పుతుందని పేర్కొన్నారు. అలాగే మెరుగైన నాడుల రక్షణ (Nerve preservation) వలన యూరినరీ, సెక్సువల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ కూడా బాగుంటుందని వెల్లడించారు.రేడియేషన్ రంగంలో సరికొత్త యుగం : "ఎంఆర్ లినాక్" వైద్య నిపుణులు డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ.. రేడియేషన్ అనగానే రోగుల్లో ఉండే సైడ్ ఎఫెక్ట్స్ భయాలను దూరం చేసేందుకు దేశంలోనే తొలిసారిగా యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో "ఎంఆర్ లినాక్"' టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.ప్రత్యేకతతో ఒకే మిషన్లో ఎమ్మారై స్కాన్, లీనియర్ యాక్సిలేటర్ (లినాక్) కలిసి పనిచేస్తాయి. ప్రతిరోజు రేడియేషన్ ఇచ్చే ముందు రోగికి ఆటోమేటిక్గా ఎమ్మారై స్కాన్ జరిగి, ట్యూమర్ సైజు, స్థానాన్ని బట్టి మిల్లీమీటర్ స్థాయిలో ఖచ్చితత్వంతో రేడియేషన్ ఇస్తారు.సైడ్ ఎఫెక్ట్స్ లేవు, పక్కన ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి హాని జరగదు. సాధారణ రేడియేషన్లో వచ్చే వాంతులు, అలసట, చర్మ సమస్యలు ఇందులో ఉండవు.తక్కువ కాలంలో చికిత్స: ప్రోస్టేట్, బ్రెయిన్, లంగ్, ప్యాంక్రియాస్ వంటి కష్టమైన క్యాన్సర్లకు కొన్ని సందర్భాల్లో కేవలం 5 రోజుల్లోనే చికిత్స పూర్తవుతుంది.ఈ అత్యాధునిక సాంకేతికతలు క్యాన్సర్ రోగులకు ఆర్థిక, శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించి మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయని వైద్యులు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీ టీమ్ లీడర్ సాయి వెంకట, డిప్యూటీ మేనేజర్ విజయ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో భారీ అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**-అవినీతి అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలి**

**- క్రీడా వ్యవస్థను కాపాడాలి**

**-ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర**

**ఉప్పల్ :**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ)లో వెలుగులోకి వస్తున్న అవినీతి, అక్రమ ఆర్థిక లావాదేవీలు, టికెట్ బ్లాక్ మార్కెట్, క్రికెట్ పరిపాలనలో పారదర్శకత లేకపోవడం రాష్ట్ర ప్రజలను, క్రీడాభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) తెలంగాణ రాష్ట్ర సమితి ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర ఆరోపించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ఇటీవల మీడియా సమావేశంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (TCA) ప్రతినిధులు చేసిన ఆరోపణలు అత్యంత సంచలనాత్మకమైనవని,. కేవలం 20 వేల విలువైన టికెట్ల వ్యవహారం కోట్ల రూపాయల అవినీతి దందాలకు దారితీసిందని వారు వెల్లడించడం రాష్ట్ర క్రీడా రంగంలో నెలకొన్న దుర్వ్యవస్థను బహిర్గతం చేస్తోందన్నారు. ఐపీఎల్ మ్యాచ్ల టికెట్లను బ్లాక్ మార్కెట్కు తరలించడం, సామాన్య అభిమానులకు టికెట్లు అందకుండా మధ్యవర్తుల ద్వారా అధిక ధరలకు విక్రయించడం, ప్రభావశీల వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం వంటి ఆరోపణలు ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలన్నారు . క్రీడలను అభివృద్ధి చేయాల్సిన సంస్థలు కొంతమంది అవినీతి వ్యక్తుల చేతుల్లో వ్యాపార కేంద్రాలుగా మారడం అత్యంత దురదృష్టకరమన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, HCAలో ఆర్థిక అక్రమాలు, నిధుల దుర్వినియోగం, పరిపాలనా లోపాలు, క్రికెట్ ఎంపికల్లో అన్యాయం, జిల్లాల స్థాయి క్రీడాకారుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతున్నాయని ఆరోపణలు వచ్చాయన్నారు . స్థానిక యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పించాల్సిన సంస్థలో లాబీయింగ్, డబ్బు, రాజకీయ ప్రభావం పెరగడం వల్ల నిజమైన ప్రతిభ వెలుగులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తమవుతోందన్నారు .ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న అంశాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్గా తీసుకొని, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని, అవినీతికి పాల్పడిన అధికారులు, మధ్యవర్తులు, బ్లాక్ మార్కెట్ ముఠాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. క్రీడా సంఘాలు యువత భవిష్యత్తును నిర్మించాల్సిన వేదికలు కావాలి గానీ, అవినీతి దందాలకు అడ్డాలుగా మారకూడదన్నారు . ప్రతిభకు బదులు డబ్బు, పరిచయాలు, ప్రభావం ఆధారంగా వ్యవస్థ నడిస్తే భవిష్యత్ తరాల క్రీడా సంస్కృతి పూర్తిగా నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో జరిగిన అవినీతిపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని, ఐపీఎల్ టికెట్ బ్లాక్ మార్కెట్ మరియు ఆర్థిక అక్రమాల్లో పాల్గొన్న అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని,

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# వరి కొయ్యలు తగలబెడితే కఠిన చర్యలు

**-మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు పోలీసుల అవగాహన**

**- నిర్లక్ష్యంగా నిప్పు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవు : ఎస్ఐ కృష్ణయ్య**



**మాడుగులపల్లి :**
రైతులు తమ పొలాల్లో వరి కోతల అనంతరం మిగిలిపోయే వరి కొయ్యలు, వరి కాళ్లకు నిప్పు పెట్టవద్దని మాడుగులపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) కృష్ణయ్య హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పోలీసు సిబ్బందితో కలిసి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. చాలా మంది రైతులు అవగాహన లేకుండా వరి కోతల అనంతరం మిగిలిన కొయ్యలు, కాళ్లకు నిప్పు పెడుతున్నారని, ఇది తీవ్ర ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలంలో ఎండ వేడికి తోడు గాలుల వేగం కూడా అధికంగా ఉండటంతో ఒకచోట ప్రారంభమైన మంటలు వేగంగా పక్కనే ఉన్న పొలాలు, తోటలు, గడ్డి నిల్వలు, వ్యవసాయ భూములకు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. కొన్నిసార్లు ఈ మంటలు సమీపంలోని నివాస గృహాలు, పశువుల పాకలు, వ్యవసాయ పరికరాలకు కూడా అంటుకొని భారీ ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు నిర్లక్ష్యంగా వ్యవహరించి వరి కాళ్లకు నిప్పు పెట్టడం వల్ల ఇతరుల ఆస్తులకు లేదా ప్రాణాలకు నష్టం కలిగితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా ఎవరూ వరి కొయ్యలను తగలబెట్టవద్దు" అని ఎస్ఐ కృష్ణయ్య స్పష్టం చేశారు. వ్యవసాయ వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని, ప్రమాదాలను నివారించేందుకు రైతులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మాడుగులపల్లి మండలంలోని రైతు సోదరులందరూ అప్రమత్తంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొని అగ్ని ప్రమాదాల నివారణపై సూచనలు తెలుసుకున్నారు.

# కారు -- బైక్ ఢీ... ఒకరికి తీవ్ర గాయాలు

**- ఇండ్లూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**- తీవ్రంగా గాయపడిన వ్యక్తిని నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలింపు**



**మాడుగులపల్లి :**
తిప్పర్తి మండలం ఇండ్లూర్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వల్లలా సైదులు, పోలరాజ్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ప్రయాణిస్తూ ఇండ్లూర్ వైపు వెళ్తుండగా, ఎదురుగా వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి వారి బైక్‌ను ఢీకొట్టినట్లు సమాచారం. ఢీకొన్న వేగం తీవ్రంగా ఉండటంతో బైక్‌పై ఉన్న వల్లలా సైదులు తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా ఆయన కాలుకు తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి సహాయం అందించడంతో పాటు 108 అత్యవసర అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, స్థానికులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు, కారు వివరాలు, ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు

**- 12వ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్‌లో భావోద్వేగ కార్యక్రమం**



**కూకట్ పల్లి :**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ కాలనీ వీఎన్ఆర్ సర్కిల్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు12వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నర్సింగరావు ప్రజల కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన ఆదర్శ నాయకుడని కొనియాడారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల అపారమైన ప్రేమతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండి సేవలు అందించిన మహానేతగా ఆయనను గుర్తు చేసుకున్నారు. సమాజ సేవనే ధ్యేయంగా తీసుకుని ప్రజల మధ్య జీవించిన నర్సింగరావు సేవా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన నాయకుల జ్ఞాపకాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శక మవుతాయని పేర్కొన్నారు. వర్ధంతి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం మొత్తం భావోద్వేగ వాతావరణంలో సాగింది.

# కేటీఆర్ నగర్కు మహర్దశ

**-రూ.1.50 కోట్లతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

**- కాలనీ వాసులతో కలిసి పనులను పరిశీలించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ కేటీఆర్ నగర్లో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో విస్తృతంగా పర్యటించిన పరమేశ్వర్ రెడ్డి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా కేటీఆర్ నగర్ వాసులు రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నారని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. "ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యం. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకుండా అభివృద్ధి సాధ్యం కాదు. కేటీఆర్ నగర్ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రూ.1.50 కోట్ల నిధులతో నాణ్యమైన సీసీ రోడ్లు వేస్తున్నాం. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రజల డబ్బుతో చేపడుతున్న పనులు దీర్ఘకాలికంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం," అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాలనీల వారీగా ప్రజా సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యకు పరిష్కారం లభిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్న పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి. నరసింహ, కాంతారావు, నగేష్, శేఖర్, బాలు, తిక్క రెడ్డి, లుకాస్, శ్రీనివాస్, చందు, రాధ, రేణుక, పద్మ, శారద, వెంకటమ్మ, రేష్మ, రజియా, ఉపేందర్ రెడ్డి, రత్న రెడ్డి, సత్తిరెడ్డి, రఘు, అలీం, సందీప్, భాస్కర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో సమస్యల గుర్తింపే కాదు... అదే రోజు పరిష్కారం కూడా : నెమలి అనిల్ కుమార్

**- నాగలక్ష్మీ నగర్లో బస్తీ బాట కార్యక్రమం**

**- ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన,అక్కడికక్కడే పరిష్కార చర్యలు**



**మల్లాపూర్ :**
ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాగలక్ష్మీ నగర్ కాలనీలో స్థానిక ప్రజలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొని కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన నెమలి అనిల్ కుమార్ ప్రజలు ఎదుర్కొంటున్న పలు మౌలిక సమస్యలను స్వయంగా పరిశీలించి, స్థానికులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, మురుగునీటి నిల్వలు, చెత్తకుప్పలు, వీధి దీపాల సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన కొన్ని సమస్యలను అదే రోజు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం విశేషం. కాలనీలో తాత్కాలికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను నివారించడంతో పాటు, గత కొన్ని రోజులుగా రోడ్లపై నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించే పనులు చేపట్టారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రం చేయించి పరిశుభ్రత చర్యలు అమలు చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అలాగే కాలనీలో మరమ్మతులు అవసరమైన స్ట్రీట్‌లైట్లను గుర్తించి వాటిని త్వరితగతిన సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నాగలక్ష్మీ నగర్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రెండు కొత్త డ్రైనేజీ లైన్ల నిర్మాణం, అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి దీపాల మరమ్మతులు వంటి పలు అభివృద్ధి పనులను గుర్తించి త్వరలోనే వాటి అమలుకు చర్యలు చేపడతామని నెమలి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. "బస్తీ బాట కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాదు... అదే రోజు పరిష్కారం అయ్యే అంశాలను వెంటనే పూర్తి చేయడం మా లక్ష్యం. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం" అని నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట నవీన్ గౌడ్, ఉపాధ్యక్షుడు వెల్పుల శివ, కోశాధికారి కె. మహేష్, గణేష్, నరేందర్ రెడ్డి, వీరాజు, లక్ష్మణ్, గాంధీ, గుజ్జ కిష్టయ్య, అరుణ్, రామకృష్ణ, పాండు, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్, లక్ష్మీపతి, కె. సురేష్ గౌడ్, విలయత్ ఖాన్, వెంకటేష్, శ్రీనివాస్, మల్లాపూర్ NSUI అధ్యక్షుడు రాహుల్, హరి, రఘు, కృష్ణ, మహేష్, ప్రవీణ్, భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ గోల్డెన్ మండీని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్, జీఆర్ రెడ్డి నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సర్కార్ గోల్డెన్ మండీ" సంస్థను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన ఈ ప్రారంభో త్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి సంస్థను ప్రారంభిం చారు. అనంతరం సంస్థ నిర్వాహకులను అభినందిస్తూ వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాం క్షించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కొత్త వ్యాపార సంస్థల ఏర్పాటుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగు తాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పనలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వ్యాపార రంగం బలోపేతం కావడం ద్వారా స్థానిక మార్కెట్ వ్యవస్థ మరింత చురుకుదనాన్ని సంతరించుకుంటుందని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు వ్యాపార, వాణిజ్య రంగాల పురోగతికి కూడా ప్రాధా న్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. చిన్న, మధ్య తరహా వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు తదితరులు పాల్గొని సంస్థ నిర్వా హకులకు శుభాకాంక్షలు తెలిపారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co